ఈనాడు
అమరావతి
బుధవారం 24 అక్టోబరు 2018 20 పేజీలు



## గన్నవరం

# అధ్యాపకుడికి డాక్టరేట్



శ్రీహరిబాబు

**తేలప్రోలు (ఉంగుటూరు), న్యూస్‌టుడే**: మండల పరిధిలోని తేలప్రోలు ఉషా రామా ఇంజినీరింగ్ కళాశాలలో గణిత అధ్యాపకుడిగా పనిచేస్తున్న వీరవల్లి శ్రీహరి బాబుకు డాక్టరేట్ లభించింది. కేఎల్ విశ్వవిద్యాలయంలో గణితశాస్త్ర ఆచార్యులు డాక్టర్ కె.జయరామిరెడ్డి మార్గనిర్దేశంలో చేసిన పరిశోధనకు రాయలసీమ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు ఆయన చెప్పారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారిగానూ కొనసాగుతున్నారు. ఆయనను మంగళవారం కళాశాల ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టరు కె.రాజశేఖర్, ప్రిన్సిపల్ డాక్టర్ఫి సాద్, అధ్యాపకులు అభినందించారు.

Activate Windows

సాక్షి 24/7 అమరావతి
బుధవారం 24-10-2018
GREATER AMARAVATHI
గరిష్టం 32.0°/ కనిష్టం 24.0°

అమరావతి | బుధవారం | అక్టోబర్ | 24 | 2018

## మన గన్నవరం

# ఉషారామ అధ్యాపకుడు శ్రీహరిబాబుకు పీహెచ్‌డీ



వీరవల్లి శ్రీహరిబాబు

తేలప్రోలు (ఉంగుటూరు) : ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో గణిత అధ్యాపకుడిగా పని చేస్తున్న వీరవల్లి శ్రీహరిబాబుకు డాక్టరేట్ లభించినట్లు ప్రిన్సిపల్ జేవీకేఎస్వీ ప్రసాద్ తెలిపారు. స్థానిక విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడారు. కేఎల్ యూనివర్శిటీలో అప్లయిడ్ మ్యాథమ్యాటిక్స్ విభాగంలో ఆచార్యులు కె.జయరావిరెడ్డి మార్గదర్శకంలో స్టడీ ఆఫ్ ఎం.హెచ్.డీప్లో ఆన్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ ప్రాబ్లమ్స్ ఇన్ రేడియేషన్ అండ్ కెమికల్ రియాక్షన్స్.. అనే అంశంపై చేసిన పరిశోధనకు కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను మంజూరు చేసినట్లు చెప్పారు. 2010 సంవత్సరం నుంచి ఉషారామలో గణిత అధ్యాపకుడిగా ఉన్న శ్రీహరిబాబు ఐదేళ్లుగా పార్ట్ టైమ్ పద్ధతిలో పరిశోధనను కొనసాగించారన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థులకు సమాజ సేవా కార్యక్రమాలపై మార్గదర్శనం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా శ్రీహరిబాబును ఆయనతోపాటు కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం, డైరెక్టర్ కె.రాజశేఖరరావు, అధ్యాపక బృందం అభినందించారు.